బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

గచ్చిబౌలి: శేరిలింగంపల్లిలో కాషాయజెండా ఎగురవేస్తామని చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ నార్నే ఎస్టేట్స్ రోడ్‌లోని మైహోమ్ మంగళ కమ్యూనిటీ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో జనసేన అధ్యక్షుడు మాధవరెడ్డి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు రవికుమార్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు .నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే రవి కుమార్ యాదవ్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ కాలనీ అసోసియేషన్ ద్వారా తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు.

కొండాపూర్ డివిజన్‌లో..

కొండాపూర్ డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీలోని వజ్ర శ్రీనివాసం కమ్యూనిటీ అసోసియేషన్ సమావేశంలో రవికుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు.

మియాపూర్: డివిజన్‌లోని మయూరినగర్ పార్క్ వద్ద శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ వాకర్స్‌ను కలిసి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేందర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నార్నే ఎస్టేట్స్‌రోడ్డులోని మైహోం మంగళలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్



శేరిలింగంపల్లిలో గేటెడ్ కమ్యూనిటీవాసులతో రవికుమార్‌యాదవ్, చిత్రంలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి రవికుమార్



మయూరినగర్ పార్కు వద్ద.. బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్

బీజేపీకి మొవ్వ సత్యనారాయణ రాజీనామా



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొవ్వ సత్యనారాయణ

హఫీజ్‌పేట్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొవ్వ సత్యనారాయణ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో 18 లక్షల కమ్మ సామాజిక ఓటర్లు ఉన్నారని, ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్క సీటు కూడా కమ్మ వర్గానికి బీజేపీ కేటాయించలేదన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి న్యాయం చేయలేదన్నారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో మాట్లాడి కార్యచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మట్ట సురేష్‌గౌడ్, డీఎస్ఆర్‌కె ప్రసాద్, లీలా ప్రసాద్, ప్రసాద్, తన్నేరు ప్రసాద్, శోభ దూబే, రమేష్, భవాని, నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో బాలల పండుగ



మాదాపూర్: శిల్పారామంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బాలల పండుగలో భాగంగా శనివారం డ్యాన్స్, మ్యూజిక్, పెయింటింగ్ ఏర్పాటు చేశారు. దాదాపు 126 మంది కళాకారులు ప్రతిభ చాటారు. శిరీష దేవులపల్లి శిష్యబృందం కర్ణాటక గాత్ర కచేరి, సుస్మిత శర్మ శిష్యబృందంచే ఒడిసి నృత్యం, ప్రియ శిష్యబృందంచే భరతనాట్య ప్రదర్శన, సాత్విక శిష్యబృందంచే కూచిపూడి, డాక్టర్ చంద్ర తప్ప సహరాయ్ శిష్యబృందం కథక్ నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

లిటిల్ వన్స్ క్యూర్ ఫౌండేషన్ ప్రారంభం

మాదాపూర్: ప్రతి సంవత్సరం కోటిన్నర మంది పిల్లలు నెలలు నిండక ముందే పుడుతున్నారని నియోనటాలజీ క్లినికల్ డైరెక్టర్, కిమ్స్ కడల్స్ ఎన్ఐసీయూ విభాగాధిపతి డాక్టర్ అపర్ణ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో శనివారం ఎన్ఐసీయూ (నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) గ్రాడ్యుయేట్‌లు ర్యాంప్ వాక్ నిర్వహించారు. అనంతరం కిమ్స్ ఆసుపత్రుల చైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు , ప్రముఖ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళితో కలసి లిటిల్ వన్స్ క్యూర్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ నెలలు నిండకముందే పిల్లలు పుడుతున్నారని కోటిన్నర మందిలో 10లక్షల మంది వివిధ సమస్యలతో మరణిస్తున్నారన్నారు. ఇలాంటి పిల్లలలో 98శాతం మందికి విజయవంతంగా నియోనేటర్ ,పిడియాట్రిక్ చికిత్సలతో వారిని ఆరోగ్యవంతంగా చేస్తున్నట్టు తెలిపారు. పేద తల్లిదండ్రులకు నెలలు నిండకముందే పుట్టిన వారికి ఈ ఫౌండేషన్ ద్వారా చికిత్సలు అందించనున్నట్టు ఆయన తెలిపారు.

బీఆర్ఎస్‌ది పారదర్శక పాలన

- ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించాం
- ఇంటింటికీ రక్షిత తాగునీరు
- అమీన్‌పూర్ రూపురేఖలు మార్చాం
- బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: అన్నివర్గాల ప్రజలకు పారదర్శక పాలనను అందిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ బలపరచాలని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అమీన్‌పూర్‌లోని ఆయా కాలనీలలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డితో కలిసి శనివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతో అమీన్‌పూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా చేయడంతో పాటు నాలుగేళ్లలో రూ.150 కోట్లతో మౌలిక వసతులు కల్పించామన్నారు. అదేవిధంగా రూ.120 కోట్లతో ఐదు రిజర్వాయర్లను నిర్మించామని తెలిపారు. అవినీతికి నిదర్శనంగా నిలిచిన కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం నరసింహాగౌడ్, పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వేదిక పటాన్‌చెరు..

క్రీడాకారులకు వేదికగా పటాన్‌చెరు నియోజకవర్గాన్ని నిలుపుతున్నామని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని రూ.7.50 కోట్లతో ఆధునీకరించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు క్రీడాకారులు ప్రకటించారు. మైత్రి మైదానం అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి విజయానికి ఏకగ్రీవ మద్దతు..

పటాన్‌చెరు: పట్టణంలోని ముస్లిం మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గస్థాయి ఇమామ్, మౌజాన్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి విజయానికి ముస్లింలు మద్దతు తెలిపారు.



రామచంద్రాపురం: భారతీనగర్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం..

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం నిలిచాయని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని లక్ష్మీపతిగూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గొల్ల ఆంజనేయులుయాదవ్, అవుసుల సురేందర్‌చారి, గొల్లనర్సింహులు, వెంకటేష్, రాములు, శ్రీనివాస్, సుధాకర్, హరికృష్ణ, మహేష్, అనిల్, శ్రీకాంత్ తదితరులు బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రగతి మరింత కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీలలో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కార్పొరేటర్‌లు పుష్పనగేష్, సింధుఆదర్శ్‌రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లేపల్లి సోమిరెడ్డి మాట్లాడుతూ మహిపాల్‌రెడ్డిని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



అమీన్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి, తుమ్మల పాండురంగారెడ్డి



జిన్నారం: బొల్లారంలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు

బొల్లారం మున్సిపల్ పరిధిలో..

మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, నాయకులు వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

జపాన్‌లో ఉన్నత విద్యావకాశాలు



జపనీస్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఉంచిన జపనీస్ డాల్స్

గచ్చిబౌలి: జపాన్‌లోనూ విద్యావకాశాలు పుష్కలంగా ఉన్నాయని కాన్సుల్ జనరల్ ఆఫ్ జపాన్(చెన్నై) హెటాగా మసయూకీ పేర్కొన్నారు. శనివారం కొండాపూర్‌లోని ఏషియన్ సన్‌సిటీలో నాగ రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జపనీస్ ఫెస్టివల్‌లో నా.రా జపాన్ హబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జపాన్ హబ్‌తో భారత్, జపాన్ మధ్య మైత్రి బలోపేతమవుతుందన్నారు. జపాన్ కల్చర్, ఎడ్యుకేషన్, టూరిజం తదితర అవకాశాలను తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. నాగ రామ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నాగనాథ్ మాట్లాడుతూ 20 ఏళ్ల పాటు జపాన్‌లో ఉన్న అనుభవంతో నా.రా జపాన్ హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కల్చర్ ఎక్స్ఛేంజీతో పాటు జపనీస్ భాష నేర్పుతామని తెలిపారు. జపాన్‌కు వెళ్లాలనుకునే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, విద్యావకాశాల గురించి తెలియజేస్తామన్నారు. జపనీస్ ఫెస్టివల్‌లో మూడు రోజుల పాటు జపనీస్ డాల్స్, బొన్సాయ్ మొక్కల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ ఫౌండేషన్ (న్యూఢిల్లీ) డైరెక్టర్ జనరల్ సటు కోజీ, నాగ రామ ట్రస్ట్ ప్రెసిడెంట్ రామభద్ర తదితరులు పాల్గొన్నారు.





ప్రచారంలో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ కుటుంబ సభ్యులు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేయండి

బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ శనివారం కూకట్‌పల్లి డివిజన్‌లోని పాపిరెడ్డినగర్, ఆస్‌బెస్టాస్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌యస్‌కు శ్రీరామరక్ష అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

గాంధీ కుటుంబ సభ్యుల ప్రచారం

గాంధీ సతీమణి శ్యామలాదేవి, కుమారుడు పృథ్వీ, కుమార్తె ప్రణతి, కోడలు భార్గవితో కలిసి శనివారం ఇంద్రాహిల్స్, ఆదిత్యనగర్, సాయి చరణ్ కాలనీ, ఇంద్రానగర్, శంషీగూడలో ప్రచారం చేశారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

రాయదుర్గం: తొమ్మిదేళ్ళకాలంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు మరోసారి అవకాశం కల్పించాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. రాయదుర్గంలోని ఎంఎస్ కన్వెన్షన్‌లోగచ్చిబౌలి డివిజన్‌లోని బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆయనను ఘనంగా సత్కరించారు.



కూకట్‌పల్లి డివిజన్ ..ప్రచారంలో పాల్గొన్న గాంధీ, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు



బూత్ కమిటీ సమావేశంలో చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

హఫీజ్‌పేట్‌లో ..

హఫీజ్‌పేట్ : డివిజన్ పరిధిలో మదీనాగూడ, రామకృష్ణనగర్, శాంతినగర్ తదితర కాలనీలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆరికెపూడి గాంధీ ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 మంది యువకులు, నాయకులు డివిజన్ అధ్యక్షులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సమక్షంలో పార్టీలో చేరారు.

సొంతగూటికి యాదగౌడ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యాదగౌడ్ కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

మియాపూర్ : శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ కుంకుమ బాంక్వెట్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలి: సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో వాకర్స్‌ను కలిసి పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందించి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని వారికి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు, రైతుభరోసా, గృహజ్యోతి, యువవికాసం ,ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేస్తామన్నారు.

యువ నాయకుడు అనిల్ పార్టీలో చేరిక

రాయదుర్గం: గౌలిదొడ్డికి చెందిన యువనాయకుడు అనిల్ దారుగుపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు జగదీశ్వర్‌గౌడ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కండువా కప్పుకున్న శిరీష సత్తూరి

బీఆర్‌యస్ ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకురాలు, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూరి శనివారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమెకు జగదీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.



బొటానికల్ గార్డెన్‌లో వాకర్స్‌ను కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

కార్పొరేటర్ ప్రచారం

హఫీజ్‌పేట్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో హఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజితగౌడ్ శనివారం ప్రచారం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్‌ను గెలిపించాలన్నారు.

కరపత్రాల పంపిణీ

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివిధ గేటెడ్ కమ్యూనిటీలలో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.



గేటెడ్ కమ్యూనిటీలలో..

ఇంటింటి ప్రచారం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ సప్తగిరి కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ కుమార్తె హారిక శనివారం ప్రచారం చేశారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శిరీష



తండ్రి తరఫున ప్రచారం చేస్తున్న హారిక